నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 3 ఏప్రిల్ 2025 8 పేజీలు

## ఉ(తు)నికి కోల్పోతున్న

# గిరిజన ఆధారం



- పల్లెల్లో ప్రారంభమైన తునికాకు సేకరణ
- టెండర్లు పిలిచినట్లు అధికారుల వెల్లడి
- ముందుకు రాని కాంట్రాక్టర్లు
- పర్యవేక్షణ లోపమా,అవగాహన రాహిత్యమా
- అటవీ సంపద పై అక్రమార్కుల చూపు

సూర్య రాయికల్

అడవి తల్లిని నమ్ముకున్న గిరి పుత్రుల జీవనాధారం తునికాకు సేకరణ..పర్యవేక్షణ లోపమా,అవగాహన రాహిత్యమా తెలియదు కానీ,రాను రాను ఉ(తు)నికి కోల్పోతుంది.గతంలో గిరిపుత్రులకు ప్రధాన జీవనాధారమైన తునికాకు సేకరణ అడవుల్లో అధికారుల పర్యవేక్షణ లోపంతో,ప్రజలకు అవగాహన కల్పించక పోవడంతో అంతరించి పోతుందనీ అడవి పుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేసవి వచ్చిందంటే చాలు గ్రామాల్లో ప్రజలు తునికి ఆకు సేకరణ ప్రారంభిస్తారు.కరోనా ప్రభావం వల్ల గత



మూడేళ్ళుగా తునికాకు సేకరణ ఆశించిన రీతిలో సాగలేదు.అయితే ఇప్పుడిప్పుడే పరిస్థితులు మెరుగు పడడంతో తునికాకు సేకరణకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.వేసవిలో ముఖ్యంగా గిరిజన,ఇతర పల్లె ప్రజలకు అలాగే ప్రభుత్వానికి కూడా ఆదాయం తెచ్చిపెడుతుంది ఈ తునికాకు సేకరణ. తునికి ఆకుని బీడీల తయారీలో విరివిగా వాడుతారు.ఈ వృత్తి పైన తెలంగాణ వ్యాప్తంగా చాల మంది ప్రజలు ఉపాధి పొందుతున్నారు.

(వివరాలు 2లో)

## నేరాల నియంత్రణకు పగడ్బందీగా వ్యవహరించాలి

- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే
- డయల్100 కాల్స్‌కు తక్షణమే స్పందించాలి
- జిల్లా పోలీస్ కార్యాలయంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ



సూర్య రాజన్న సిరిసిల్ల.

నేరాల నియంత్రణలో పోలీసు అధికారులు సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితె ఆదేశించారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో సిరిసిల్ల సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ల వారిగా నమోద్కైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి సంబంధ నేరాలు, పోక్సో కేసులు,మిస్సింగ్ కేసులు, గంజాయి,(మిగతా 2లో)

## పేదవాడి ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పథకం

- దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ
- ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున అందజేత..
- లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని బుధవారం పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ లో గల రేషన్ షాప్ నందు పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ వేణులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట(మిగతా 2లో)



## వలస కార్మికుల పిల్లలకు ఇంగ్లీషులో బోధన

- కార్మికులు పిల్లలను పాఠశాలకు పంపించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



వలస కార్మికుల పిల్లలు తల్లిదండ్రులతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉన్నందున వారికి ఇంగ్లీషులో బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతిలో చదువుతున్న సుమారు వంద మంది వలస కార్మికుల పిల్లలకు కలెక్టర్ పమేలా సత్పతి స్కూల్ బ్యాగులు, డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్ అందజేశారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠ శాలల్లో ప్రత్యేక తరగతుల్లో 500 మందికి పైగా కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని తెలిపారు. ఈ విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, డ్రాయింగ్ బుక్స్, క్రయాన్స్, స్టేషనరీ అందించామని తెలిపారు. వారు పనిచేస్తున్న ఇండస్ట్రీల యజమానుల సహకారంతో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందజేస్తామని అన్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని(మిగతా 2లో)



# ఉ(తు)నికి కోల్పోతున్న గిరిజన ఆధారం

**: పల్లెల్లో ప్రారంభమైన తునికాకు సేకరణ**
**: టెండర్లు పిలిచినట్లు అధికారుల వెల్లడి**
**: ముందుకు రాని కాంట్రాక్టర్లు**
**: పర్యవేక్షణ లోపమా, అవగాహన రాహిత్యమా**
**: అటవీ సంపద పై అక్రమార్కుల చూపు**



**సూర్య, రాయికల్**

## గిరిజన ఆధారం.. తునికాకు సేకరణ

వేసవిలో వ్యవసాయ పనులు పెద్దగా లేకుండడంతో పల్లె ప్రజలు,గిరిజనులు తునికాకు సేకరణకు ఇంటిల్లిపాదీ మొత్తం సేకరించడానికి చెట్టు గుట్టల వెంబడి వెళ్లి,తునికి ఆకులు తెంపు కొని ముల్లెలుగా కట్టుకొని ఇంటి వద్దకు వచ్చి, వాటిని కట్టలుగా కట్టి ఆరబెట్టి బీడీ కార్మికులకు, టేకేదారులకు,కాంట్రాక్టర్లకు విక్రయిస్తారు.తునికి ఆకును అడవిలో నుండి సేకరించిన తర్వాత, వాటిని కట్టలుగా కట్టి ఎండలో ఎండబెడతారు. ఒక్కో కట్టకు 50 ఆకుల చొప్పున ఉంచి కడ తారు.ఆకు నాణ్యతను బట్టి ప్రభుత్వం వీటి ధర నిర్ణయిస్తుంది.ఒక్కో కట్టకు 2.05 నుండి 3 వరకు చెల్లిస్తుంది.ఇలా 50 ఆకుల చొప్పున ఉండే కట్టలు 1000 కలిపితే దాన్ని స్టాండర్డ్ బ్యాగ్ అంటారు.ప్రతి ఏడాది ప్రభుత్వ అటవీ శాఖ దాదాపు 2-3 లక్షల స్టాండర్డ్ బ్యాగులను సేకరిస్తుంది.దీంతో సీజన్ మొత్తం మీద ఒక్కో కుటుంబానికి దాదాపు 20 నుండి 30 వేల వరకు ఆదాయం సమకూరుతుందని అంచనా. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో తునికాకు సేకరణ క్రమంగా తగ్గుకుంటూ వస్తుంది,ఇందుకు కారణం గిరిజనులు ఇతర ప్రజలు ఎక్కువ కూలి దొరికే పనులపై ఆసక్తి చూపడమే. ఈ తునికాకు సేకరణ ఎక్కువగా ఉమ్మడి ఖమ్మం,వరంగల్, కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాల్లో జరుగుతుంది.

## జిల్లాలో ప్రారంభమైన తునికాకు సేకరణ.. ముందుకు రాని కాంట్రాక్టర్‌లు

జగిత్యాల జిల్లాలో సుమారు 164 హెక్టార్లలో అటవీ విస్తరించి ఉంది. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలుఉండగా,జగిత్యాల,ధర్మపురి,కొడిమ్యాల ,రాయికల్ మెట్ పల్లి లో అటవీ రేంజ్ లు కలవు.కాగా ఎక్కువ శాతం అటవీ గ్రామాల ప్రజలు గిరిజనులు నివసిస్తారు. జిల్లా వ్యాప్తంగా చుట్టూ దట్టమైన అడవులు విస్తరించి ఉండటంతో అటవీ ఉత్పత్తులు,సహజ వనరులు పుష్కలంగా లభిస్తాయి.దీంతో ఎక్కువగా గిరిజనులు అటవీని నమ్ముకుని జీవిస్తారు.వేసవి కాలంలో గిరిజనులకు,పల్లె ప్రజలకు తునికాకు సేకరణ ప్రధాన జీవనాధారం.కాగా జిల్లాలోని రాయికల్, మల్లాపూర్,కోడిమ్యాల,ధర్మపురి రేంజ్ పరిధిలో చాలా గ్రామాలు అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్నాయి.వేసవిలో గిరిజనులు ప్రకృతి సంపదగా భావించే తునికాకు(బీడీ ఆకు) సేకరణ షురు వైంది. వయసుతో నిమిత్తం లేకుండా తెల్లవారు జామునే అడవిలో కలియతిరుగుతూ ఆకు సేకరణకు పూనుకోవడంతో గిరిజన గూడేల్లో పండుగ వాతావరణం నెలకొంది.దీంతో ప్రస్తుతం ఆయా గ్రామాలలో తునికాకు సేకరణ ప్రారంభం చేశారు.కానీ ప్రభుత్వం కల్లాలు ఏర్పాటు చేయక పోవడంతో తునికి ఆకులను ఇంటి వద్దే ప్రజలు ఆరబెట్టి విక్రయించడానికి సిద్ధంగా ఉంచారు. తునికాకు సేకరణ కోసం జిల్లా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు పిలిచి నప్పటికీ వారు ఆసక్తి చూపకపోవడంతో, తునికాకు సేకరణ జరపడం లేదని అధికారులు వెల్లడించారు.అటవీ అధికారులు తునికాకు సేకరణలో భాగంగా ముందస్తుగా జనవరి ఫిబ్రవరి మాసాలలో చెట్లను (ప్రూనింగ్) కొమ్మలు కట్ చేయడం వంటివి చేస్తే,ఆకులు సైజు,దట్టంగా పెరిగి ఎక్కువగా ఆకులు వచ్చేవని,కానీ అధికారులు, కాంట్రాక్టర్లు పట్టించుకోక పోవడం తో కొద్దిగా ఆకుల ఉత్పత్తి తగ్గినప్పటికీ వర్షాల వల్ల అడ వుల్లో తునికాకు విస్తారంగా లభిస్తున్నదని, అటవీ గ్రామాల గిరిజన ప్రజలు తెలుపుతున్నారు.

## ఆకులే కాదు పండ్లతోను ఆదాయం,ఆరోగ్యం

కేవలం తునికి ఆకుతోనే కాకుండా, వాటి పళ్లతో (తునికి పండ్లు) కూడా చాలా వరకు లాభాలున్నాయి. ఈ తునికి పండ్లలో విటమిన్ ఎ మరియు సి అలాగే మాంగనీస్ కూడా లభిస్తుంది. వీటిలో ఇతర యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి, ఇవి క్యాన్సర్ మరియు స్ట్రోక్ సహా అనేక తీవ్రమైన ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాలను నివారించడం లో సహాయపడ తాయి.తునికి పండ్లలో:కేలరీలు: 118, ప్రోటీన్: 1 గ్రాము, కొవ్వు: 0 గ్రాములు, కార్బోహైడ్రేట్లు: 31 గ్రాములు, ఫైబర్: 6 గ్రాములు, చక్కెరలు: 21 గ్రాములు లభిస్తాయి. ఈ తునికి పండ్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడతాయి, అలాగే ఇవి మధుమేహ రోగులగు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చి, సంబంధిత అనారోగ్య సమస్యలు రాకుండా నివారించడంలో తోడ్పడతాయని ప్రకృతి వైద్యులు పేర్కొన్నారు.

## సేకరణ చేపడితేనే ఆదాయం, ఉపాధి.

సుమారు నెల రోజులకు పైగా ఉపాధి తునికాకు సేకరణ పనులతో కార్మికులకు సుమారు నెల రోజులపాటు చేతినిండా పని,పనికి తగ్గ వేతనం కూడా లభిస్తున్నది. తునికాకు సేకరణతో పాటు కల్లాలల్లో వాటిని ఆరబెట్టడం ఉల్టా పంట చయడంలోడింగ్,అన్లోడింగ్ వంటి పనుల వల్ల గిరిజన కూలీలకు ఉపాధితో పాటు ఆదాయం లభిస్తుందని,లేని యెడల దళారీల చేతివాటంతో తీవ్రంగా నష్టపోతామని తమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా అధికారులు స్పందించి అటవీ ప్రాంతాలలో తునికాకు సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని గిరి పుత్రులు కోరుతున్నారు.

# నేరాల నియంత్రణకు పగడ్బందీగా వ్యవహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు,పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. అనంతరం ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని ,పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు.పోక్సో, ఎస్సీ,ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న కేసులలో త్వరగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి నింధితులను అరెస్టు చేసి చార్జిషీట్ దఖాలు చేయాలన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని, నేరాల చేదనలో సాంకేతిక పరిజ్ఞానం విని యోగించాలని అధికారులను ఆదేశించారు.డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా నూతన బాధ్యతలు స్వీకరించిన సోలోమన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ కరీంనగర్ ఆవరణలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో నూతనముగా పదవి బాధ్యతలను పగిడిమర్రి సోలొమన్ స్వీకరించినారు. గతములో వీరు రీజినల్ మేనేజర్ ఆదిలాబాద్ రీజియన్‌లో వున్నారు. పదవోన్నతి పై కరీంనగర్ జోన్ ( కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ ) వచ్చి ఖుస్రో షా ఖాన్ కరీంనగర్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కి కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) బి.వి.రావు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) ఎస్. భూపతి రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ (కరీంనగర జోన్ ) విలాస్ రెడ్డి, వీరు ఇద్దరికీ పుష్ప గుచ్చము ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినారు.జోనల్ వర్క్స్ మేనేజర్ సుగుణాకర్, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ స్వప్న కుమారి, జోనల్ హాస్పిటల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సి గిరిసిమ్హారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోచయ్య లింగం SC & ST ASSOCIATION సభ్యులు దొంతు రాజయ్య, స్క రాజు, శేఖర్, రాంనర్సయ్య, శ్రీనివాస్, లక్పతి ఇద్దరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు పుష్ప గుచ్చము ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినారు. జోనల్ కార్యాలయం సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపినారు.

# పేదవాడి ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పథకం

(మొదటి పేజీ తరువాయి)

విజయ రమణారావు ప్రారంభించారు.పేదవాడి ఆకలి తీర్చేందుకు దేశంలోని ఏ రాష్ట్రం తీసుకొని సాహసోపేతమైన నిర్ణయాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేస్తుందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యంను బుధవారం నుండి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం దొడ్డిబియ్యం ఇస్తే పేద ప్రజలు అమ్ముకునే వారు కానీ ఎప్పుడూ పంపిణీ చేసే సన్న బియ్యం తో ప్రజలు పండగ చేసుకుంటున్నారని అన్నారు. పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా 413 చౌక ధరల దుకాణాల ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా బుధవారం నుంచి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో మరికొన్ని రేషన్ షాపులు తీసుకు వస్తామన్నారు. త్వరలోనే రాష్ట్టవ్యాప్తంగా 30 లక్షల రేషన్ కార్డులు జారీ చేయబోతున్నట్లు తెలిపారు.సన్న బియ్యం పంపిణీ కోసం కేంద్రంతో సంబంధం లేకుండా 2700 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందనీ తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి సన్న బియ్యం, ఇస్తాం రేషన్ కార్డులు ఇస్తామంటూ పేద ప్రజలను మోసం చేసింది. కానీ మేము మంచి చేస్తే అభినందించాల్సింది పోయి విమర్శిస్తున్నారు .దేశంలో సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. మాట తప్పకుండా ఒక గింజ కట్టింగు లేకుండా వడ్లను కొనుగోలు చేసిన 48 గంటలలోనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. ఒక పెద్దపల్లి నియోజకవర్గంలోనే సన్న వడ్లు పండించిన రైతులకు 59.62 కోట్లు బోనస్ గా ఇచ్చామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,పట్టణ మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, తూముల సుభాష్, భూతగడ్డ సంపత్, అమరేష్, రవి,రమేష్, ఎనగందుల ప్రదీప్,నారాయణ, ఏడేళ్ల శంకర్,అమీరేష్, శ్రీకాంత్, అస్లాం, కలవేన మహేందర్, గిరినేని సంపత్ రావు,అరుకల రమేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జగదీష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లలకు ఇంగ్లీషులో బోధన

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. పిల్లలకు గణితంతో పాటు ఇంగ్లీష్ నేర్పించాలని ఆదేశించారు. కార్మికులు వారి పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలలకు పంపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలో మొగ్ధంపూర్, బొమ్మకల్, చెర్లబూత్కూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వలస కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు. కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి ఎంఈఓ రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ కోతిరాంపూర్ లోని గాంధీ విగ్రహం నుండి ఘనంగా ప్రారంభించి 9,10,31,32,50 డివిజన్ల మీదుగా కొనసాగించి కమాన్ కూడలి వద్ద ముగించారు.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడై వంద సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా జై బాపు అని పార్లమెంట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అందుకే జై భీమ్ పేరుతో ప్రజల్లోకి వెళున్నామని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా జై సంవిధాన్ అభియాన్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,SC సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్యా,గంగుల దిలీప్, కోడూరి రవీందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్స్ భోమన్న, ఉమాపతి, నీతికుంట యాదన్న, సరిల్లా ప్రసాద్, బుచ్చి రెడ్డి,గంట కళ్యాణి శ్రీనివాస్,చెర్ల పద్మ, మహాదేవుని భార్గవి, వంగల సాగర్,నవాబ్ భాయ్, దన్న సింగ్, వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల కడుపు కొట్టి, ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర

## - సిరిసిల్ల సెస్ తీరుపై అఖిలభారత పద్మశాలి సంఘం ఆగ్రహం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోని పేద నేత కార్మికుల కడుపు కొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ సెస్ పాలకవర్గం అధికారులు కుట్రపన్నారని అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందికట్ల స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందికట్ల స్వామి,కార్యదర్శి గడ్డం జగన్నాథం తోపాటు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమార్తపు మురళి పాల్గొని సిరిసిల్ల పట్టణంలోని పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందికట్ల స్వామి మాట్లాడుతూ 2016 నుండి 2023 వరకు సిరిసిల్ల పట్టణంలోని పవర్ లూమ్ ఎస్ఎస్ఐ యూనిట్లకు లక్షలాది రూపాయల బ్యాక్ బిల్డింగ్ వేసి సెస్ అధికారులు వేధిస్తున్నారని ఆరోపించారు. బ్యాక్ బిల్లింగ్ సమస్యను పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా



ఉందని ఆయన అన్నారు. ఒకవైపు ప్రభుత్వం బ్యాక్ బిల్లింగ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నప్పటికీ, సెస్ అధికారులు ఎస్ఎస్ఐ యూనిట్లకు విద్యుత్ కనెక్షన్ తొలగించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులను ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం చీరల ఉత్పత్తి జరగకుండా చేసి రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని పాలకవర్గం కుట్ర చేసినట్లు అనుమానం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగానే సిరిసిల్ల నేత కార్మికులకు కష్టాలు మొదలయ్యాయని,ప్రతిపక్ష బిఆర్ఎస్ కు చెందిన డైరెక్టర్లు కలిగిన సెస్ పాలకవర్గం విద్యుత్ బిల్లుల పేరుతో పవర్లూమ్ పరిశ్రమను వేధిస్తోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమార్తపు మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను,నేతన్నలను రెండు కళ్ళుగా భావిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం కొలువు తీరగానే చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేశారని,సిరిసిల్ల పవర్లూమ్ కార్మికులకు రావలసిన 330 కోట్ల బకాయిలను విడుదల చేశారని, విద్యుత్ సబ్సిడీని 25 హెచ్పిలకు పెంచారని గుర్తు చేశారు. ప్రస్తుతం పవర్లూం పరిశ్రమలో ఎస్ఎస్ఐ యూనిట్లకు ఉన్న బ్యాక్ బిల్లింగ్ 32 కోట్లు పెద్ద సమస్య కాదని, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సెస్ పాలకవర్గం పార్టీల పేరుతో నేత కార్మికులను ఇబ్బందులకు గురి చేయొద్దని,చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రభుత్వాన్ని బదనాం చేయొద్దని సూచించారు. సెస్ పాలకవర్గం తీరు మారకుంటే వస్త్ర పరిశ్రమ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్, కార్యదర్శి గౌడరాజు,పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి సంఘం అధ్యక్షులు భాస్కర్ తో పాటు పవర్లూమ్ పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పులకు అనుగుణంగానే సెస్ చర్యలు

## - సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**02 సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోని ఎస్ఎస్ఐ యూనిట్ల బ్యాక్ బిల్లింగ్ విషయంలో కోర్టు తీర్పు,ఈ ఆర్ సి ఉత్తర్వులకు అనుగుణంగానే సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ,సెస్ పాలకవర్గం, అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆ సంస్థ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని సెస్ పరిపాలన భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిక్కాల రామారావు మాట్లాడుతూ పట్టణంలోని ఎస్ఎస్ఐ యూనిట్ ల యజమానులు సంస్థ పాలకవర్గాన్ని బదనాం చేయడం తగదన్నారు. తమ పాలక వర్గం అధికారులు సహకార సంస్థ బైలా ప్రకారం చట్టబద్ధంగా, పారదర్శకంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. పాలకవర్గ సభ్యులు కూడా సిరిసిల్ల ప్రజలు ఎన్నుకున్న వారీమేనని, తమకు సిరిసిల్ల ప్రాంత ప్రజల పట్ల బాధ్యత ఉందని



ఆయన అన్నారు.కానీ కోర్టు తీర్పులకు, ఈఆర్సీ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పాలకవర్గం పనిచేయదన్న విషయాన్ని ఎస్ఎస్ఐ యూనిట్ల యజమానులు గుర్తించాలన్నారు. సెస్ సంస్థకు 162 కోట్ల బకాయిలు ఉన్నప్పటికీ తాము ఎవరిని విద్యుత్ బిల్లుల విషయంలో బలవంతం చేయలేదన్నారు. బ్యాక్ బిల్లింగ్ కాకుండా రెగ్యులర్ బిల్లు కూడా ఎస్ఎస్ఐ యూనిట్ల యజమానులు చెల్లించడం లేదని, అందుకే వారి విద్యుత్ కనెక్షన్లు తొలగించామని ఆయన స్పష్టం చేశారు. గతంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు ఎస్ఎస్ఐ యూనిట్ల యజమానులు తమ బకాయిల్లో కొంతమేర చెల్లించేందుకు అంగీకరిస్తూ లిఖితపూర్వక హామీ ఇచ్చారని,అయినా సంస్థకు ఎలాంటి బిల్లులు చెల్లించడం లేదని ఆయన వెల్లడించారు. సిరిసిల్ల ప్రాంతంలో సెస్ వినియోగదారులంతా సోదర భావంతో సహకార సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన వివరించారు. బ్యాక్ బిల్లింగ్ సమస్య తమ పరిధిలోనిది కాదని,దానిని ప్రభుత్వమే పరిష్కరించాలని అన్నారు. తమ పరిధిలో లేని అంశాలను తమకు అంటగడుతూ పాలకవర్గాలను బెదిరించే సాంస్కృతి మంచిది కాదని హితువు పలికారు. గత 21 నెలలుగా పూర్తి పారదర్శకంగా సెస్ అభివృద్ధి కోసం పాలకవర్గం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చిక్కాల రామారావు తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ ఎండి, డి ఈ,అధికారులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి

**సూర్య రుద్రంగి**



పేదల సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. బుధవారం రుద్రంగి మండలం దేగావత్ తండా, బడితండా గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యాన్ని నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి నాయకులు దేగావత్ తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, జక్కు మోహన్, జక్కు వంశీ, గంగాధర్, అమర్సింగ్, రాజు, రవీంధర్ లు పాల్గొన్నారు.

## ముగిసిన పది పరీక్షలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరుగుతున్న పరీక్షలకు 179 మంది విద్యార్థులు గాను 179 మంది విద్యార్థులు హాజరైయ్యారని, చాలా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహానికి స్థలం కేటాయించాలి

### - తహసిల్దార్ కు కురుమ సంఘ సభ్యుల వినతి

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించడంతో పాటు కురుమ కులము, గొల్లకురమ కులం ఒకటి కాదు అని నిర్ధారణ చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు దర్శనపు లింగయ్య, సంఘ సభ్యులతో కలిసి బుధవారం తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ కులము బిసి–బి లో ఉంటే, గొల్ల కురుమ కులం బిసి–డికి చెందుతుందన్నారు. కురుమ కులముకు, గొల్ల కురుమ కులానికి ఎలాంటి సంబదం లేదన్నారు. కురుమ యాదవ కార్పోరేషన్ ఒకటిగా పెట్టడంతో అధికంగా ఉన్న బిసి–బికి కురుమ కులము సభ్యులు నష్టపోవల్సివస్తు ందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వర్ధికరణ ద్వారా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోదుడు దొడ్డి కొమురయ్య విగ్రహానికి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల నాయకులు బైరి గంగమల్లయ్య, దర్శనపు గంగ మల్లయ్య, పెంటల భూమయ్య, అమరగొండ రాజయ్య, దర్శనపు గంగాధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### - సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ


**సూర్య గంభీరావుపేట**



రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో తహసిల్దార్ మారుతి రెడ్డి తో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రంజాన్ సందర్భంగా రాష్ట్రంలోనీ రేషన్ లబ్ధిదారులందరికి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారని, ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మారుతీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగివున్న అందరికీ పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో సన్నబియ్యం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పురం రాజేశ్వర్ రావు ఏఎంసీ డైరెక్టర్లు భూక్య విటల్ ఎడబోయిన ప్రభాకర్ ఎండి అజాం గెరిగంటి రాజానర్సు ఫ్యాక్స్ డైరెక్టర్ మల్యాల రాజవిర్ రాగుల అంజిరెడ్డి నాయకులు గంగి స్వామి గౌరీ శంకర్ ఓరగంటి నర్సింలు కూడేల్లి లక్ష్మణ్ అక్క పెల్లి బాలయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

**సూర్య రుద్రంగి**



గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని రుద్రంగి గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం ఎంపీడీఓ నటరాజ్, ఎంపీఓ సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెం 51ను సవరించి మల్టీపర్పర్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనాల జీవోలను అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి ప్రస్తుతం అందిస్తున్న వేతనాలను 18వేలకు పెంచాలన్నారు. కార్మికులకు 10 ఇన్సురెర్స్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 19 తరువాత సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ బిల్లు సవరణ ఉపసంహరించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





పెన్షనర్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వ పెన్షన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు ఉపసంహరించాలి "అనే విషయంలో జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు.ఈ వేదికలో ప్రధాన వక్తగా టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో కేంద్రం ఆమోదింప జేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు.పెన్షనర్లను పాత,కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్యవిషయమన్నారు.ఈ బిల్లులోని సవరణల ద్వారా సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీవిరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి. ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు.పెన్షన్ హక్కులు, లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. పెన్షనర్లను పదవీవిరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం అసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని,ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు,అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు,ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన పరిస్థితి రాకముందే ఈ పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ తరపున కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ చర్చావేదికలో సంధాన కర్తగా రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి ,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జిల్లా,యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు పోషకాహారం అందించేందుకే పథకం

## - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ షాకీర్

**సూర్య మెట్‌పల్లి:-**



రాష్ట్రంలోని పేద ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్దికి అన్నారు. పట్టణంలోని 12వ వార్డు పరిధిలోని పలు రేషన్ షాప్ లలో పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్, గుజ్జేటి చక్రధర్, ఇందిరమ్మ సభ్యురాలు శాంత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసి అభివృద్ధి అధికారి సునీత, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్ర శేఖర్ గౌడ, గౌడ సంఘ ప్రతినిధులు, బిసి,ఎస్సి ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## రేపు జిల్లాలో ఎస్సి కమిషన్ చైర్మెన్ పర్యటన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు ఐదుగురు కమిషన్ సభ్యులు జగిత్యాల జిల్లాలో ఈ నెల 4 న పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎస్సి,ఎస్టీల భూములు, అట్రాసిటీ సంబంధిత సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కొడిమ్యాల మండలం నాచుపల్లి శివారులోని జేఎన్టియుహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో రూల్ అఫ్ రిజర్వేషన్ పై సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.

## మిత్రుని కుటుంబానికి అండగా తోటి మిత్రులు

**సూర్య మెట్‌పల్లి**



తమతో కలిసి చదువుకొని కలసి అడుకున్న చిన్న నాటి మిత్రుడు అకాల మరణం చెందడంతో ఆ మిత్రుడి కుటుంబానికి అండగా నిలవాలని తలచిన తోటి మిత్రులు మిత్రులు మరణించిన మిత్రుడి కూతురు పేరుతో నగదును ఫిక్స్ డిపాజిట్ చేశారు...వివరాల్లోకి వెళితే మండలంలోని బండాలింగాపూర్ గ్రామానికి చెందిన ఆడేపు రాకేష్ అకాల మరణం చెందడంతో పట్టణంలోని శ్రీనివాస గురుకుల 2023,2024 కు చెందిన పదవతరగతి విద్యార్థులు మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని 51 వెయ్యి నూట పదహారు రూపాయల నగదును రాకేష్ కూతురి పేరుతో ఫిక్స్ డిపాజిట్ చేశారు. మిత్రులు కాస మహేష్, మద్రిపెల్లి మురళీ, లవంగ రమేష్, యం.డి షబ్బీర్, బానుచందర్ తదితర మిత్రులు ఉన్నారు.

## బిసి పోరు గర్జనలో పాల్గొన్న తాజామాజీ మున్సిపల్ చైర్పర్సన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



దేశ రాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బిసి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పోరు గర్జనలో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. బిసి బిల్లులను 42 శాతం రిజ్వేషన్లు పార్లమెంట్ లో ఆమోదించి, తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాధాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర ఎమ్మెల్యేలు ఎంపీలు, రాష్ట్ర బీసీ నాయకులు పాల్గొనగా వారికి మద్దతుగా జగిత్యాల నుండి అడువాల జ్యోతి పాల్గొన్నారు

## వీర హనుమాన్ విజయ యాత్రను సక్సెస్ చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్ర మంను సక్సెస్ చేయాలని జగిత్యాల పట్టణంలోనీ 1 వ వార్డులో హనుమాన్ దేవాలయం వద్ద బుధవారం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 7న విశ్వాహిందూ పరిషత్ భజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీరహనుమాన్ విజయ యాత్రకి మాలదారులకి భక్తులకి ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా 1 వార్డులో హనుమాన్ దేవాలయం, తహశీల్ చౌరస్తా వద్ద వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాలు పంపిణీ చేశారు. హిందువులందరు ఈ శోభాయాత్ర లో అధిక సంఖ్యలో విచ్చేసి "ర్యాలీ" ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్, కుమార్,చీట్ల గంగాధర్, సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల పొచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారిని సన్మానించిన పిఆర్టియు టీఎస్ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవం తంగా నిర్వహించిన జిల్లా విద్యా శాఖ అధికారి రాముకి పిఆర్టియు టిఎస్ నాయకులు బుధవారం డిఈవో కార్యాల యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి. పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### - సిడిపిఓ మమత

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రం 5లో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో రాయికల్ సెక్టార్ సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ప్రీ స్కూల్ నమోదు శాతం పెంచాలని,పిల్లల ఎదుగుదల ప్రతినెల పర్యవేక్షిస్తూ, తల్లులకు గృహ సందర్శన ద్వారా సలహాలు ,సూచనలు అందిస్తూ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిలారు.అంగన్వాడి కేంద్రం నుండి అందించే సేవలు ప్రతి కుటుంబం అందుకోవాలని,ఎండాకాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని,వారికి సరి అయిన పోషకాహారం అందించాలని తల్లులకు తెలపాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, రాయికల్ సెక్టర్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలో మంగళ వారం సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను మండల గౌడ సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగాండ్ల రమేశ్ గౌడ్, గౌడ సంఘ నాయకులు పాపన్న విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాల సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా మండల గౌడ సంఘ ప్రతినిధులు సత్యనారాయణ గౌడ్, గంగాధర్, కాశ గౌడ్, నరేందర్ తదితరులు ఉన్నారు



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 3 ఏప్రిల్ 2025



# దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం

## -పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా -ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



సన్న బియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని, పేదలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని చౌక ధరల దుకాణం వద్ద గ్రామ ప్రజలకు పంపిణీ చేసి తదుపరి రైతన్నల కోరిక మేరకు నిట్టూరు గ్రామంలో ఇంట్రెస్ట్ ఫండ్ ద్వారా రూ. 20 లక్షల రూపాయలతో ఊర చెరువు గట్టుపై కల్వర్టు నిర్మాణం కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటులో ఉంచామని, పేదలకు అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అధిక సంఖ్యలో సన్న రకం ధాన్యం పండటంతో మన జిల్లా అవసరాలు తీరడంతో పాటు ఆసిఫాబాద్ జిల్లాకు కూడా ఎగుమతి చేశామని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయలను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు , పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,పట్టణ మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, తూముల సుభాష్, భూతగడ్డ సంపత్, అమరేష్, రవి, రమేష్, ఎనగందుల ప్రదీప్, నారాయణ, ఏడేళ్ల శంకర్,అమీరేష్, శ్రీకాంత్, అస్లాం, కలవేన మహేందర్, గిరినేని సంపత్ రావు,అరుకల రమేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జగదీష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# పుట్ట మధు వాక్యలను తీవ్రంగా ఖండించిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

మంథని గోదావరి నది పై నుంచి మంచిర్యాల జిల్లా శివ్వారం వరకు నిర్మాణ చేయదలచిన వంతెన పై మాజీ ఎమ్మెల్యే అసత్యం ఆరోపణల, సత్యదూరమైనవిగా ఎలాంటి ఆధారాలు లేకుండా వున్నాయిఅని జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో వుండి కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఒక ఎకరానికి సాగు నీరు అందించలేకపోయారు మీ పరిపాలన హయాంలో ఓడేడు వంతెన ఇప్పటికే మూడుసార్లు కూలిన ఘటన రాష్ట్ర ప్రజానీకం అంతా చూస్తారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో డబ్బుల్ షూటర్ పేరు తెచ్చుకున్న మంత్రి శ్రీధర్ బాబు పేరు ఉచ్చరిచే నైతిక హక్కు కూడా లేదు మీకు మాజీ ఎమ్మెల్యే గౌరవం మంత్రి రోజుకు 18 గంటలు పని చేస్తూ ఈ రాష్ట్ర అభివృద్ధి బాటలు వేస్తువున్నారు అని, పుట్ట మధుకు పోయిన ఎన్నికల్లో మంథని ప్రజలు బుద్ధి చెప్పిన తన వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు రాలేదు అని ఇప్పటికైన గ్రహీచాక పోతే భవిష్యత్ అధకరం అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయిఅని పుట్ట మధును యువజన కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.



## ఓసీపీ-1 మైనింగ్ ఎస్.ఈకి డీజీఎం గా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 మైనింగ్ ఎస్.ఈ కోలాగురా కిషన్ కు డీజీఎం గా పదోన్నతి లభించింది. ఈయన ఈ ప్రాజెక్టులో పర్యావరణ పరిరక్షణ అధికారిగా పనిచేస్తున్నారు. ఈయనకు ప్రమోషన్ రావడం పట్ల ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్,ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ భాస్కర్ తదితరులు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి

**సూర్య పెద్దపల్లి**



పదవ తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు ఎగ్జామ్ ముగిసాక పరీక్ష కేంద్రం నుండి విద్యార్థులు ఆనందంతో బయటికి వచ్చి సంబరాలు చేసుకున్నారు. తోటి విద్యార్థులతో గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు వీడ్కోలు తెలుపుకున్నారు. హాస్టల్ విద్యార్థులు ఇంటి బాట పట్టారు.

## ఎంపీఓ కు నివాళులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సూర్యాపేట జిల్లా మునగాల మండలం మండల పంచాయతీ అధికారి డి. శ్రీనివాస్ గుండెపోటుతో అకాల మరణం చెందగా బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పంచాయతీ అధికారి కాటం భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఈజిఎస్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లావణ్య, సీనియర్ అసిస్టెంట్ వంశీ, పంచాయతీ కార్యదర్శులు రామ్మోహన్, రాజ్ కుమార్, ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు సంధ్య , శ్రీనివాస్, సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్లు, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి వేడుకలు నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాల గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడిన మహా నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్,మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, లింగాల గౌడ సంఘం అధ్యక్షుడు నల్లగొండ నాగరాజు, ఉపాధ్యక్షులు కమ్మగోని భాస్కర్ గౌడ్, సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ లక్ష్మణ్ గౌడ్, బుర్ర రవి గౌడ్,నల్గొండ శంకరయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు, వడ్లకొండ లింగయ్య గౌడ్ మల్యాల ఓదెలు గౌడ్, ముత్యం నరసయ్య పాల్గొన్నారు

## 4వ తేదీన బేగంపేట వారసంత వేలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామపంచాయతీకి సంబంధించిన 2025-26 సంవత్సరానికి గాను వారసంత వేలం వేయుటకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 4వ తేదీన ఉదయం 10:30 నిమిషాలకు బహిరంగ వేలం నిర్వహించబడునని రామగిరి తహసిల్దార్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ పి.సుమన్, పంచాయతీ సెక్రెటరీ పెంచాల రత్నాకర్ లు తెలిపారు. కావున వేలంలో పాల్గొనేవారు షరతులు,నిబంధనలకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును. ఇట్టి కాంట్రాక్టు గడువు 12 నెలలు అనగా (01-04-2025 నుండి 31-03-2026 వరకు) అమలులో ఉండును. వేలమునకు డిపాజిట్ వారసంత రూ. 10వెల నగదు రూపంలో చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరు.

## తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**




తెలంగాణ యాంటీ డ్రగ్ నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్ ను బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే . లక్ష్మీ నర్సయ్య ఆవిష్కరించారు. యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ బి. మురళి, కమిటీ మెంబర్లు డాక్టర్ శాలిని , డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువతీ యువకులు డ్రగ్స్ కు బానిస కాకూడదని, యువత తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. విద్యార్థులు తమ ఆరోగ్యం , భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్కు దూరంగా ఉండాలన్నారు. యాంటీ నార్కటిక్స్ బ్యూరో వారు రూపొందించిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారంగా నిర్వహిస్తామని, విద్యార్థులకు అవగాహన కలిగిస్తామని నార్కటిక్స్ బ్యూరో కళాశాల కోఆర్డినేటర్ బి .మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.లక్ష్మి నర్సయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ .సతీష్, డాక్టర్ శాలిని, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, శ్రీలత, డాక్టర్ నారాయణ, వేణుగోపాల్, అంజయ్య, సునీత, మరియు ఆఫీస్ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదోన్నతుల ద్వారానే మంచి గుర్తింపు, ఉత్సాహం, రెట్టింపు బాధ్యత

## -రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ - 51మంది పోలీసు కానిస్టేబుల్‌లకు పదోన్నతి

**సూర్య గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో పనిచేస్తున్న 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి లభించడంతో బుధవారం వారిని ఇక్కడికి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో అభిన ందించి, ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు మంచి గుర్తింపు, ఉత్సాహంతో పనిచేయాలని ఆలోచన వస్తుందని, ఎలాంటి రిమార్క్ లు లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,



పెరిగిన రెట్టింపు బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింతగా నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా పోలీసు సేవలు అందించాలని సీపీ సూచించారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదే విధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటారని, మానసిక, శారీరక ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, సూపరింటెండెంట్ లు సందీప్, మనోజ్ కుమార్, సీసీ హరీష్ పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేది సన్న బియ్యం పథకం

## - దేశంలోనే విప్లవాత్మకం.. సన్న బియ్యం పంపిణీ.. - అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**



దేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మకంగాపట్టిన సన్న బియ్యం పథకం పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ పథకం పేదలకు ఒక వరమని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఇది ఒక గొప్ప అవకాశమని, ఈ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని రామడుగు మండలం వేదిర గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సన్న బియ్యాన్ని లబ్దిదారులకు అందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని, ఏ ప్రభుత్వం ఉన్నా సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి తీరాల్సిందేనని పేర్కొన్నారు. ఆ విధంగా పేదల కోసం పకడ్బందీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందుకు నిదర్శనమే సన్నబియ్యం పథకం ప్రారంభించడమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసలు కలలో ఈ పథకం అమలు అవుతుందని ఊహించలేదని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఏ రాష్ట్రంలోనూ ఈ పథకం అమలు కావడం లేదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఈ పథకం విప్లవాత్మక మైనదని, పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరనీ, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారని తెలిపారు. వీటన్నింటికీ ముఖ్యమంత్రి చెక్ పెట్టాలనే ఉద్దేశంతోనే ప్రతి పేదవారి ఇంటా ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీనీ ముఖ్యమంత్రి ప్రారంభించారని చెప్పారు. ఈ పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని తెలిపారు.భారతదేశం తెలంగాణ వైపు చూసేలా ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వనుందని, ఇది నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. జిల్లాలోని రేషన్ షాప్ ల ద్వారా తెల్ల కార్డుదారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తెలిపారు.వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగు తుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150 కి పైగా పెంచామని పేర్కొన్నారు. పేదలందరూ సన్న బియ్యం పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కల్పిస్తుందని తెలిపారు.

# హత్య జరిగిన పది నెలలకు పట్టుబడ్డ నిందితులు

## - లై డిటెక్టర్ ద్వారా నిందితుల గుర్తింపు

## - ఇద్దరి అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బీర్పూర్ శివార్లలోని రోళ్ళవాగు సమీపంలో 2024 జూన్ 14 న జరిగిన హత్య కేసును పోలీసులు 10 నెలలకు చేదించారు. నిందతులను లై డిటెక్టర్ ద్వారా గుర్తించి వారిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ రఘు చందర్ వివరాలు వెల్లడించారు. బీర్పూర్ గ్రామ శివారులో రోళ్ల వాగు దగ్గర గుర్తు తెలియని వ్యక్తిని పెట్రోల్ పోసి నిప్పంటించి కాల్చి చంపినారని, అప్పటి బీర్పూర్ పంచాయితీ కార్యదర్శి పుర్రే చిన్న నర్సయ్య బీర్పూర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. మృతుడి ఎముక భాగాలను డి ఎన్ ఏ పరీక్ష నిమిత్తం ఎఫ్ఎస్ఎల్, హైదరాబాద్ కు పంపి, చనిపోయిన వ్యక్తి నర్సింహుల పల్లికి చెందిన అంకం లక్ష్మీనారాయణ (55) గా గుర్తించారు. మృతుని కుటుంబ సభ్యులపై అనుమానంతో మృతుడి చిన్న కుమారుడు అంకం సాయి కుమార్, భార్య అంకం అరుణ లను అదుపులోకి తీసుకొని విచారించారు. వారు నేరం అంగీకరించకపోవడంతో వారికి ఎఫ్ఎస్ఎల్, హైదరాబాద్ లో అందుబాటులో ఉన్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో లై డిటెక్టర్ టెస్ట్ కు పంపారు. టెస్ట్ ఫలితాల ద్వారా హత్య చేసింది వారేనని నిర్ధారించుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా, నిందితులు అంకం సాయికుమార్ తన తండ్రి అంకం లక్ష్మీనారాయణ రోజూ తాగి వచ్చి, ఏ పని లేకుండా గొడవ చేస్తున్నాడని ఉద్దేశంతో, మృతుడి కొడుకు, తన భార్య ఇద్దరు కలిసి చంపి పెట్రోల్ పోసి నిప్పంటించి కాల్చినారని అంగీకరించారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈకేసును చేదించిన జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, వై కృష్ణారెడ్డి ని జగిత్యాల డిఎస్పి రఘుచందర్ అభినందించారు




# సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఎల్ డీ ఎం మల్లికార్జున్ రావు బీసీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**సూర్య ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 4 నుండి 16 వరకు జరగనున్న నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి అధ్యక్షతన అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్యూలైన్లు, మంచినీరు, చలువ పందిళ్లు, శానిటేషన్, పార్కింగ్, ఎల్ఈడి స్క్రీన్లు, కూలర్లు, రోడ్ల గుంతలను పూడ్చడం, లైట్లు తదితర సదుపాయాలను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రభుదేశాయ్, లక్ష్మీ కిరణ్ లు, సిపి గౌస్ ఆలం, ఆర్డీవో రమేష్ బాబు, ఏసీపీ శ్రీనివాస్ జి, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఆలయ ఈవో కందుల సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్1 ర్యాంకర్ జక్కుల అరుణ్ కుమార్‌ను

# అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య మంథని**



గ్రూప్ - 1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మంథనికి చెందిన విద్యార్థిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో తనను కలిసిన గ్రూప్ 1 అభ్యర్థి జక్కుల అరుణ కుమార్ ను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ 1 పోటీ పరీక్షల్లో మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు, మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత విద్యార్థిని, అతని తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారి వేణుగోపాల్, తల్లిదండ్రులు మల్లేశ్వరి , లక్ష్మీనారాయణ, తది తరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి అర్పించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. సర్వాయి పాప న్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శమని అన్నారు. సామాజిక సమానత్వానికి పాటుపడిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అద్యక్షులు గౌడ సంఘంగుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్,మాచెర్ల అంజయ్య గౌడ్, జక్కె వీరస్వామి, తాళ్ళపల్లి హరికుమార్ గౌడ్,సంపునూరి మల్లేశం గౌడ్, మునిగల సుధాకర్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్,పురుషోత్తం సుగుణకార్,ఆశిష్ గౌడ్,సాగర్ గౌడ్,అనిల్ గౌడ్ గౌడ సంఘం ప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.